సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | గురువారం 18 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 262
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణు బెదిరింపులకు లొంగేదిలేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తాచాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



భోపాల్,సెప్టెంబర్17(సాక్ష్యం): నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మిగతా 2 లో..

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

**కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు**
**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్17(సాక్ష్యం): పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న 2 లో

## ఈవీఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్17(సాక్ష్యం): ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక 2 లో

## 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు ..

**ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 2 లో

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

**తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం**

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో 2 లో

జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్‌నాథ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్లే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసిందన్న రక్షణమంత్రి పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన సెప్టెంబర్ 17ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినంగా నిర్వహించింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పరేడ్ మైదానంలోని అమర జవాన్ల స్మృతి స్థల్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. భద్రతా బలగాల గౌరవవందనం స్వీకరించారు.



# నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

**భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది**

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
తెలంగాణ విమోచన దినోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మిగతా 2 లో..

"పేదల ఆత్మగౌరవం పెంచేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. కృష్ణానదీ జలాల్లో న్యాయపోరాటానికి సిద్ధం అవుతున్నాం. 904 టీఎంసీల సాధనకు ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణానదీ జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. హైదరాబాద్‌ను గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మనరాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి." - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం



- ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ.. ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద సీఎం ఘనంగా నివాళి

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో మిగతా 3 లో..

# నగరంలో మరోమారు భారీ వర్షం

- వర్షానికి రహదారులు జలమయం
- పలు చోట్ల నీళ్లు నిలిచి ట్రాఫిక్‌కు కష్టం
- మియాపూర్‌లో 9.7 సెం.మీ. వర్షపాతం
- బంగాళాఖాతంలో అల్పపీడనమే కారణం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక



హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు మిగతా 3 లో..

# గ్రూప్ 1పై టీజీపీఎస్సీ పిటీషన్!

**హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన టీజీపీఎస్సీ**

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రూప్ 1 నియామక ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతుంది. గ్రూప్ 1 అంశంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను టీజీపీఎస్సీ ఆశ్రయించింది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి మార్చి 10న విడుదల చేసిన ఫలితాలను, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేస్తూ సెప్టెంబర్ 9న సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. తీర్పు సందర్భంగా టీజీపీఎస్సీకి కోర్టు 2 ఆప్షన్లను ఇచ్చింది. మెయిన్స్ మిగతా 2 లో..

# విద్యావిధానంలో సమూల మార్పులు

- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సీఎం రేవంత్ సూచన



హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మిగతా 2 లో..

# సరైన సమయంలో కేసీఆర్ జనంలోకి వస్తారు

- జనం కూడా కేసీఆర్ రాక కోసం చూస్తున్నారు
- రీజినల్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం
- తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ
- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కేటీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్ష్యం): జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.



# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉ ౦డడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉ ౦దని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యాంచుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉ న్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

## 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు ..

మొదటిపేజీ తరువాయి..

22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.



# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

మొదటిపేజీ తరువాయి..

ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్



వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

మొదటిపేజీ తరువాయి..



ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని



నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# విద్యావిధానంలో సమూల మార్పులు

మొదటిపేజీ తరువాయి..

విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

ముంబై,సెప్టెంబర్17(సాక్ష్యం): మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది.. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు-, అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘట నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాం తంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలా పాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# గ్రూప్ 1పై టీజీపీఎస్సీ పిటీషన్!

మొదటిపేజీ తరువాయి..

జవాబు పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలి. ఆ ఫలితాల ఆధారంగా 563 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే 2024 అక్టోబరు 21 నుంచి 27 మధ్య జరిగిన మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి, ఆ పరీక్షలను తిరిగి నిర్వహించాలి. ఈ ప్రక్రియను 8 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టంచేసింది. ఈక్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కాగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేయాలని, చేయవద్దని కోరుతూ దాఖలైన మొత్తం 12 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదప్రతివాదనలు విన్న ధర్మాసనం 222 పేజీల తీర్పును వెలువరించింది. టీజీపీఎస్సీ పక్షపాతంతో వ్యవహరించి ఉద్యోగ నియామక నియమాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించినట్లు కోర్టు తేల్చింది. ఈ కారణాల వల్ల గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మేరకు మాడరేషన్ పద్ధతిని వర్తింపజేయడం ద్వారా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల సమాధాన పత్రాలను మాన్యువల్‌గా తిరిగి మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. పునఃమూల్యాంకనం చేయలేని పక్షంలో 8 నెలల్లోపు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించాలని పేర్కొంది.నిజానికి.. నిబంధనల ప్రకారం మూల్యాంకనానికి రెగ్యులర్ సిబ్బందినే వినియోగించాల్సి ఉండగా, రిటైర్డ్ అయిన వాళ్లతో చేయించడాన్ని హైకోర్టు నిలదీసింది. నిబంధనల ప్రకారం 2 సార్లు పేపర్లు మూల్యాంకనం చేయాలి. కానీ అలా చేయకుండా మెయిన్స్ పరీక్షలకు కీ, ఆధారాలు చూపలేమని కమిషన్ విడ్డూరంగా సమాధానం చెప్పింది. పైగా రెండు కేంద్రాల్లో పరీక్షలు రాసిన పలువురికి ఒకేరకమైన మార్కులు రావడంపై కూడా కోర్టు తప్పుబట్టింది. మహిళా అభ్యర్థులను 28 కేంద్రాలు కేటాయించగా.. ఒక్క కోఠి ఉమెన్స్ కాలేజీలో 2 సెంటర్లలో మాత్రమే 71 మంది ఎంపికవడం కొసమెరుపు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్




నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

# ఈవీఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్



మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉ ౦డేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలెట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

# పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

మొదటిపేజీ తరువాయి..

కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజెఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు



తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజెఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ

విశాఖపట్నం,సెప్టెంబర్17(సాక్షి): దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం..

# దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం



మొదటిపేజీ తరువాయి..

రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు-క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్



డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది

1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్భందంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో

మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ-పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# సరైన సమయంలో కేసీఆర్ జనంలోకి వస్తారు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు. తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్



పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# నగరంలో మరోమారు భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. మరోవైపు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు బారులుతీరాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో మూడు, నాలుగు రోజులపాటు- వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే మిగిలిన జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కొండాపూర్ వంటి ఐటీ కారిడార్ ప్రాంతాలతో పాటు సరూర్ నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అనేక చోట్ల వాహనాలు నీటిలో చిక్కుకుపోయాయి. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, నగరంలో అత్యధికంగా మియాపూర్‌లో 9.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత లింగంపల్లిలో 8.2 సెం.మీ., హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో 8.1 సెం.మీ., గచ్చిబౌలిలో 6.6 సెం.మీ., చందానగర్‌లో 6.4 సెం.మీ. వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు.పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతోనే ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను చేపట్టాయి. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

## దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై ఆధారపడ్డాం

## తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్షి): యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు- యూరియా రాక



ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది -టె-ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు.

తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు- చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పెద్ద ఎత్తున డ్రోన్‌లను కూడా సరఫరా చేయాలని చూస్తున్నామని, అంతేకాకుండా, సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత

హైదరాబాద్,సెప్టెంబర్17(సాక్షి): తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

**CHANGE OF NAME**

I, MUHAMMAD SAMEENA BEGUM, W/O. SAJID MUHAMMAD, R/O. H.NO. 8-4-452/1, FLAT NO. 203, 2ND FLOOR, PREM NAGAR, ERRAGADDA, HYDERABAD-500 018, TELANGANA. HAVE CHANGED MY NAME FROM MOHAMMAD SHAMEENA BEGAM (OLD NAME) TO MUHAMMAD SAMEENA BEGUM (NEW NAME) FOR ALL PURPOSES.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

**ఇండియన్ బ్యాంక్**
మల్లాపురం బ్రాంచ్, హైదరాబాద్
ఫోన్: 040-27172988, 27177590

**వాహన వేలం అమ్మకపు నోటీసు**

| బ్రాంచి పేరు | రుణగ్రహీత పేరు & చిరునామా | వాహన రకం | రిజిస్ట్రేషన్ నం & సంవత్సరం | రిజర్వ్ ధర (రూ.) | EMD ధర (రూ.) |
|---|---|---|---|---|---|
| మల్లాపురం బ్రాంచ్ | రుణగ్రహీత: శ్రీ అడపాల సందీప్ రెడ్డి హామీదారు: అడపాల రమాదేవి | ట్రాన్స్‌పోర్ట్ వాహనం | TS-07-UE-5863 ఇంజన్ నం. TBH1K31169 ఛాసిస్ నం. MA1ZU2TBKH1K79538 | 3,06,000 | 30,600 |

పైన పేర్కొన్న EMDని **02.10.2025**న లేదా అంతకు ముందు సాయంత్రం 5.00 గంటల వరకు డిడి/పే ఆర్డర్ ద్వారా **ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్, హైదరాబాద్**లో డిపాజిట్ చేసిన వారి కోసం బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. **వేలం తేదీ & సమయం: 03.10.2025 ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య ఇండియన్ బ్యాంక్ మల్లాపురం బ్రాంచ్ హైదరాబాద్‌లో.** మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 040-27172988, 27177590, శ్రీ కె. రమేష్ బాబు మొబైల్: 9948123052 ఈ-మెయిల్: mallapuram@indianbank.co.in.
విజయవంతమైన బిడ్డర్ అదే రోజు NEFT/ RTGS/ బ్యాంక్ TRF చేయాలి. వాహనాన్ని "**ఎక్కడ ఉన్నది ఉన్నట్లే**" అనే షరతుపై వేలం వేస్తారు. మరిన్ని వివరాలు, నిబంధనలు మరియు షరతుల కోసం, ఆసక్తిగల బిడ్డర్లు **ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్‌ను** సంప్రదించవచ్చు. అధీకృత అధికారి ఎటువంటి కారణం చూపకుండానే వేలాన్ని అంగీకరించవచ్చు/రద్దు చేయవచ్చు.

స్థలం: హైదరాబాద్
తేది: 18-09-2025

సం/-బ్రాంచ్ మేనేజర్
ఇండియన్ బ్యాంక్

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

చండూరు సాక్ష్యం.. సెప్టెంబర్ 17

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఇంచార్జ్ జిల్లా నాయకులు బొడిగ అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1947లో బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్రానికి



మాత్రం ఎందరో తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలతో, సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్యతో నిజాం నవాబ్ కబంధ హస్తాల నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం వచ్చింది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో బి ఆర్ యస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సీనియర్ నాయకులు మేకల సుదర్శన్ రెడ్డి, చిలుకూరి అశోక్, జిల్లా పార్టీ కోశాధికారి కాసాల జనార్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, మాదగోని నాగార్జున, కళ్ళెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, నాయకులు తడకమళ్ళ శ్రీధర్, గురజాల కృష్ణ, నలపరాజు యాదగిరి, దోటి శివ, సామ వెంకట్ రెడ్డి, కోమటి ఓంకారం, ఇరిగి శివ, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, చెనగాని శేఖర్, దోటి కిరణ్, గండు శ్రీకాంత్, మంచుకొండ సాగర్, తడకమళ్ళ అశ్విని, గురజాల అలివేలు, గండు లక్ష్మి, పున్న నరసింహ, ఆవుల వెంకన్న, రామలింగం, సైదులు తరి సురేష్, బూత్ అధ్యక్షులు గన్నవరం నాగరాజు, బోయపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)

మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనగా ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని కోదాడ ప్రభుత్వ హాస్పిటల్లో జిల్లా కలెక్టర్





తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి,ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. వైద్యశిబిరాల్లో నేత్ర, దంత, చర్మ, చెవి, ముక్కు, గొంతు, ప్రసూతి, డెర్మటాలజీ, సైక్రియాట్రిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని సేవలందిస్తారని బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ, హిమోగ్లోబిన్, నేత్ర, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన మందులను అక్కడికక్కడే అందజేస్తారని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తారని అలాగే మహిళలకు రక్త హీనతకు గురి కాకుండా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని అలాగే అవసరమైన మందులను కూడా వైద్యశిబిరంలో పంపిణీ చేస్తారని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సూపరిటీడెంట్ దశరద,డిప్యుటీ డి ఎం హెచ్ ఓ జయమనోహరి, ఆర్డీవో సూర్యనారాయణ, కమిషనర్ రమాదేవి ఎమ్మార్వో వాజిద్ అలీ, డాక్టర్లు అధికార సిబ్బంది లో పాల్గొన్నారుపాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో వికృత చేష్టలు.. విద్యార్థికి గాయాలు

ఉప్పల్, సెప్టెంబర్ 17 (సాక్ష్యం):

పుట్టినరోజున బర్త్డే బంప్స్ పేరిట తోటి విద్యార్థులు చేసిన వికృత చేష్టలతో ఓ బాలుడు గాయాలపాలయ్యాడు. నాచారం పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేటకు చెందిన విద్యార్థి(14) నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 29న పుట్టినరోజు కావడంతో.. తోటి విద్యార్థులు మధ్యాహ్నం విరామ సమయంలో సరదాగా చేసిన చేష్టలతో ఆ విద్యార్థి మర్మంగాలకు గాయమై రక్తం రావడంతోపాటు వృష ణాలు వాచిపోయాయి. విషయం తెలిసి ప్రిన్సిపల్ ఆ విద్యార్థిని ఆసుపత్రికి తరలించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం బంజారాహిల్స్ లోని ఆసుపత్రికి తరలించారు. మర్మంగాల నుంచి రక్తం రాకుండా చేసిన శస్త్ర చికిత్సతో ప్రాణాపాయం తప్పింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో బాధ్యులైన విద్యార్థులు, పాఠశాల యాజమా న్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరిరక్షణను మెరుగుపరచడం, సమగ్ర వైద్య సేవలను అందించడాన్ని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం



పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో స్వస్థ నారి %-% స్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి మెగా మెడికల్ హెల్త్ క్యాంప్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని అన్నారు. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో,అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందిస్తారు. వైద్య శిబిరాల్లో పొందిన సేవల వివరాలను ఆన్లైన్‌లో సమయానుసారంగా నమోదు చేయాలని సూచించారు. శిబిరాల్లో ప్రసూతి వైద్యం, చిన్నపిల్లల ఆరోగ్య పరీక్షలు, కంటి, దంత, సైకియాట్రి, డెర్మటాలజీ వంటి రంగాల్లో వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణీ మహిళలకు అవసరమైన పరీక్షలు, చిన్నారులకు టీకాలు అందజేసి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే, పౌష్టికాహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని, గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా కార్డులు జారీ చేస్తారు. ఆయుష్మాన్ భారత్ %-% ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కార్డులు అందజేస్తారు అని అన్నారు. ఈ శిబిరంలో 371 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం జరిగింది. ప్రతిరోజు ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్యాంపులు నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్యశాఖఅధికారి డా. బి. రవి రాథోడ్, డా. చింత రమేష్ (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్), డా. శ్రీనివాసరావు (జిజిహెచ్ సూపర్డెంట్), డా. ఎల్. వెంకన్న (మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్), నాయక్, ఆప్తమాలాజి, డాక్టర్ కవిత, అనస్తీసియా డాక్టర్ కోటేశ్వరరావు, డెంటిస్ట్ డాక్టర్ అన్నపూర్ణ, సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస సౌమ్య, చర్మ డాక్టర్ అర్జున్. స్పెషలిస్ట్ డాక్టర్ అర్జున్, కెవి రాజు (హెల్త్ ఎడ్యుకేటర్), పురుషోత్తం, గీత,



డా. సుధీర్ రెడ్డి (డిప్యూటీ డీఎంహెచ్ఓ), డా. సారంగం, డా. లక్ష్మీనారాయణ, డా. నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్ (ప్రోగ్రాం ఆఫీసర్లు), డా. చైతన్య (స్వస్థ పరివార్ అభియాన్), డాక్టర్ మౌనిక, డాక్టర్ సాగర్, స్పెషాలిటీ డాక్టర్స్,డాక్టర్ శ్రీవిద్య గైనకాలజిస్ట్, పీడియాట్రిక్ డాక్టర్ దివ్య, ఈఎన్టీ డాక్టర్ సతీష్ రామకృష్ణ (సబ్ యూనిట్ ఆఫీసర్), వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ అర్జున్, డాక్టర్ సాగర్,నీలోహన (డిపిఎం), శ్రీనివాస్, స్వామి, అనిల్ కుమార్ (సీసీ), సౌమిత్, ఉమాకార్, సాయికుమార్, వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు, కంబాలపల్లి,యుపిఎస్సి, మల్యాల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే వేముల వీరేశం

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

చిట్యాల సెప్టెంబర్ 17(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే



వేముల విదేశం అన్నారు.చిట్యాల మండలంలోని సుంకనపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ భవనం, చిన్నకాపర్తి లో 20లక్షల రూపాయలతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనం,12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అంతకుముందు ఏపూర్ లో డీఈసి కంపెనీ వారు నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభించారు. అనంతరం ఏపూరి గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తితో ఆనాడు తెలంగాణలో హైదరాబాద్ విలీనం జరిగిందని రజాకార్లకి ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన మహనీయులను మరవొద్దని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నియంత పరిపాలన చేసి 8లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టి అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక ప్రతి పక్షాలు విమర్శలు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. విమర్శలు చేసేముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. సుంకేనపల్లి నుండి వెల్లంకి వరకు రోడ్డు పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని అలాగే గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు అయ్యాయని రెండింటికి ఒకేసారి శంకుస్థాపన చేస్తానన్నారు.అరెగూడెం గుజ్జ రోడ్డునీ కూడా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,పి ఆర్ డి ఈ మహేష్,తహసిల్దార్ జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ విజయ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి,ఆవుల యాదయ్య, యాకరి లింగస్వామి, బొంతల అంజి



రెడ్డి కొంపెల్లి వెంకటరెడ్డి,అంతటి నరసింహ,ఏపూరి మాజీ సర్పంచ్ సుర్వి లింగస్వామి, జనగాం రవీందర్, ఆవుల సుందర్,దుబ్బా కుమారస్వామి, దేశ బోయిన మల్లమ్మ, బండ ఆంజనేయులు,బండ లింగస్వామి,అంతటి వెంకటేశం, అద్దెల లింగారెడ్డి,ఏళ్ళ చంద్ర శేఖర్, రావుల సైదులు, కక్కిరేణి లింగయ్య, ఐలయ్య, మర్రి లింగయ్య,కిరణ్ శివ శంకర్,పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి,అహల్య,సెక్రెటరీ మౌనిక,ఆశా భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**ఖానాపురం సెప్టెంబర్ 17 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్ , జూనియర్ కాలేజీలో మంగళవారం




హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ భాష ప్రాముఖ్యత గురించి వివరించారు. భారతదేశం ఒక భిన్నతల సమ్మేళనం అయినప్పటికీ, హిందీ భాష దేశంలోని ప్రజలను ఒకే తాటిపై నిలిపే జాతీయ సమైక్యతకు ప్రతీక అని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు వేర్వేరు భాషలు మాట్లాడుతున్నప్పటికీ, హిందీ భాష వారందరినీ కలిపే వంతెనగా పనిచేస్తోందన్నారు. హిందీ భాష ద్వారా దేశభక్తి, సాంస్కృతిక వారసత్వం, పరస్పర అవగాహన మరింత బలపడుతుందని వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొందరు విద్యార్థులు జాతీయ సమైక్యతకు సంబంధించిన పాటలు ఆలపించి వాతావరణాన్ని దేశభక్తి స్ఫూర్తితో నింపారు. మరికొందరు సాంస్కృతిక నృత్యాలు, నాటికలు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే విధంగా ఆటలు, వేదిక ప్రదర్శనలు నిర్వహించారు.విద్యార్థులలో జాతీయ సమైక్యత భావనను పెంపొందించేందుకు, హిందీ భాష ప్రాముఖ్యతను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రతినిధులు తెలిపారు. ఈ హిందీ దివస్ వేడుకలు విద్యార్థులకు భాషా ప్రాధాన్యం, జాతీయ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యం గురించి అవగాహన కలిగించడంతో పాటు, వారి సృజనాత్మకతను వెలికితీసే వేదికగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమాన్ని వీక్షించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు రవికుమార్, వసీం, మల్లికార్జున్ రావు, సయేరా, రాజేందర్, రాజకుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, నరసయ్య చారి, విగ్నేశ్వర రావు, పద్మావతి, స్రవంతి, రాధిక, నిర్మల, జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో తెలంగాణ ప్రజా



పాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్



డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు, జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పంపిణీ (సరఫరా) లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు, ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ లో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు

విశ్వకర్మ చిత్రపటానికి పూజ చేస్తున్న హైదర్ నగర్ విశ్వకర్మ సంఘం సభ్యులు

శేరిలింగంపల్లి, సాక్ష్యం:

ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం హైదర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.స్థానిక హనుమాన్ దేవాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఏ మేరకు అయ్యప్ప విశ్వకర్మ, ప్రభాకర్ విశ్వకర్మ లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన



రాయితీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు సునీల్ విశ్వకర్మ, శ్యామ్ విశ్వకర్మ, సురేష్ విశ్వకర్మ, నాగప్ప విశ్వకర్మ, ఓంకార విశ్వకర్మ, బి. అశోక్,మారుతి విశ్వకర్మ, రాజు విశ్వకర్మ, జగన్నాథ్ విశ్వకర్మ, రఘు విశ్వకర్మ, మహదేవ్ విశ్వకర్మ ఏ.అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు



**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని తెలంగాణ ఆవిర్భావం గురించి మాట్లాడారు. ప్రజా పాలన తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమం. ప్రజా పాలన అంటే ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సేవలను అందించడం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం అన్నారు. కమిషనర్ రమాదేవి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, గంధం యాదగిరి, ఖాజా గౌడ్ షాబుద్దీన్ చిప్పిరిశెట్టి రాజు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ కర్రి సుబ్బారావు పాశం శ్రీను యేసయ్య బాగ్దాద్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి




**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** లంబాడీల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ అన్నారు. ఈనెల 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని కోరారు. అనంతరం బాలాజీ నగర్ కెఆర్ఆర్ కాలేజీ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....లంబాడీల వేష,భాషలను,జీవన శైలిని మరియు తెలంగాణ రాష్ట్రంలో అప్పటి లంబాడీల సోషల్ స్టేటస్ ను పరిగణలకు తీసుకుని ఆర్టికల్ 342 ప్రకారం 1976లో పార్లమెంట్లో అమలు చేయటం జరిగింది.. అప్పటికి 20 సంవత్సరాల రిజర్వేషన్ ని బంజారాలు కోల్పోయి ఉన్నారు.. ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని కోరారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించడం సరికాదని అన్నారు.బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్ జిల్లా అధ్యక్షుడు భూక్య రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బానోతు నందలాల్ నాయక్, రాజు నాయక్ ,బానోతు సైదానాయక్ సేవాలాల్ సేన అజ్మీరా వాసునాయక్, కృష్ణ, నాగు, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ





**చిట్యాల సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు పీక వెంకన్న జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినము అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్న విష్ణు, వరికుప్పల నరసింహ, ఐతరాజు రమేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### బుగ్గమ్మ కుటుంబాన్ని పరామర్శించిన
## యువశక్తి యువజన సంఘం సభ్యులు



**చిట్యాల సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బొప్పని బుగ్గమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న యువశక్తి యువజన సంఘం పాలకవర్గ సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సంఘం సలహాదారులు నిమ్మనగోటి శ్రీనివాసు బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు 50కేజీ ల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం,కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకన్న,కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి శ్రీను,ఉపేందర్,వార్డు నాయకులు దాసరి నరసింహ, తీగల శివ, దాసరి వెంకన్న,గండమల్ల శంకర్, యువశక్తి యువజన సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి క్రీడలకు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు



**చిట్యాల సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** ఈరోజు, రేపు (18, 19 తేదీలలో)నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) డివిజన్ స్థాయి క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు గాను నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికయ్యారు. గత నెల 25, 26 తేదీలలో మండలంలోని పెద్ద కాపర్తి హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడల పోటీలు మరియు ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ క్రీడలో బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, పోలేపల్లి శ్రీవల్లి, నమ్రత లు ఎంపిక కాగా ,అండర్ 14 కబడ్డీ క్రీడలో బత్తుల నిహారిక, పి ఐశ్వర్య, పోలేపల్లి వర్షిత లు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర విభాగంలో పొట్లపల్లి మణికంఠ, షేక్ రహీద్ అన్వర్ లు ఎంపికయ్యారు. వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో గుండెబోయిన సాయి ప్రణీత్ ఎంపికయ్యారు. డివిజన్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ అభినందనలు తెలియజేశారు. డివిజన్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాక్షించారు.

### మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జాతీయ స్థాయిలో
## ప్రతిభ కనబర్చిన జయ స్కూల్ విద్యార్థులు



**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** ఏఎంటీఐ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో కోదాడలోని జయ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ చెన్నైలోని ఏఎంటీఐ వారు నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ లో తమ స్కూల్ విద్యార్థులు 21 మంది రెండో లెవల్ కు అర్హత సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

## గణపవరంలో ప్రజాపాలన



**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం).** గణపవరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి జీవిత రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి జాతీయ జెండా ను ఎగరవేశారు. కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు. ఇర్ల సీతారామి రెడ్డి. సింగారెడ్డి హిమబిందు సుమారెడ్డి. ఇర్లా నారపరెడ్డి. ఇర్లా లక్ష్మారెడ్డి. జె నాగ ప్రసాద్. చిన కోటయ్య. సత్యం. వెంకటేశ్వర్లు. మధు. ఎర్ర కొండలు. భీముడు. రవి. నరసింహారావు. శశి రెడ్డి. సత్యం. మనస్సుర్. దుర్గయ్య. సైదులు. బంగారయ్య. సైదులు. నాగరాజు. జైపాల్. నారాయణ పాల్గొన్నారు.

## దొరకుంటలో ప్రజా పాలన



**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** మండల పరిధిలోని దొరకుంట గ్రామపంచాయతీలో బుధారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు పాలకి సురేష్, వెంకటేశ్వర్లు రవికుమార్ పత్తిపాక వెంకటేశ్వర్లు అహ్మద్ గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా చౌటుప్పల్‌లో
## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్ సెప్టెంబర్ 17 ( సాక్ష్యం) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మానాన్న అనాదుల ఆశ్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు కాసుల వెంకటేశం గౌడ్ - సరస్వతి దంపతులచే సుమారు 600 మంది అనాథలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీ సీనియర్ నాయకులు దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, సేవా పక్వాడ్ - 2025 కన్వీనర్ ఆలే చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, బీజేవైఎం నాయకులు దిండు భాస్కర్, కట్ట కృష్ణ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య, ఊడుగు వెంకటేశం, బత్తుల జనార్ధన్, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య, తడక సురేఖ, చికూరి వెంకటేశం కడవేరు పాండు, గోశిక పురుషోత్తం, బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, గుండెబోయిన వేణు, రమాకాంత్, పర్నే శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వసతి గృహ సంక్షేమ
## హాస్టల్స్ సూర్యాపేట జిల్లా కమిటీ ఎన్నిక

- సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా చిత్తలూరి పద్మ





**కోదాడ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా ప్రభుత్వ వసతిగృహ సంక్షేమ హాస్టల్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కోదాడ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఆ సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ జానీ మియా, సెక్రటరీ దున్నా శ్యామ్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కోదాడకు చెందిన చిత్తలూరి పద్మ, అసోసియేట్ అధ్యక్షులుగా వి పద్మమ్మ, వైస్ ప్రెసిడెంట్లుగా నాగేందర్, అంజయ్య లతీమున్, కవిత, మమత లతో పటు సెక్రటరీలుగా ముత్యాల రావు, భాస్కర్, రవి,వాణి జోత్స్న,సరితా, సాయిరాం లతో పాటు తదితర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు టీఎన్జీవో సంఘం అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని భరోసాని ఇచ్చారు. సమన్వయంతో సంఘాన్ని కలిసికట్టుగా పనిచేసి బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దున్నా శ్యామ్, రాష్ట్ర ఈసీ మెంబర్ పోటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఆకాశ వర్మ, భాస్కర్,కోదాడ యూనిటీ అధ్యక్షులు గడ్డం చిరంజీవి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి
## చెక్కులను అందజేసిన శాసనమండలి చైర్మన్



**చిట్యాల సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాధగొని రాములు 46వేల ఐదు వందలు,కేస విజయలక్ష్మి 24 వేలు,బోయ వెంకన్న 9వేలు రూపాయల చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోనీ స్వామి, పట్ల జనార్ధన్ పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మేడబోయిన శ్రీను, ఎలిమినేటి హరిప్రసాద్, ఉయ్యాల నరేష్,నరసింహ,కుమార్, మరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు




**చిట్యాల సెప్టెంబర్ 17(సాక్ష్యం)బీ** చిట్యాల పట్టణ కేంద్రం లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ . అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 వ పుట్టినరోజు సందర్బంగా చిట్యాల పట్టణ కేంద్రం లో రక్తాదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. చిట్యాల టౌన్ మండలం రామన్నపేట నార్కట్పల్లి బీజేపీ నాయకులు కార్యాకర్తలు రక్తా దానం చేయడం జరిగింది.బీజేపీ నాయకులు నకిరేకంటి మొగులయ్య, మైల నర్సింహా,పాల్వాయి భాస్కర్ రావు, మాస శ్రీనివాస్, కన్నీబోయన మహాలింగం, పీక వెంకన్న, శ్రీనివాస్,బండ మధుకర్, కూరెళ్ల శ్రీను,పొట్లపల్లి నర్సింహా ,పల్లె వెంకన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**చిట్యాల సెప్టెంబర్ 17 (సాక్ష్యం)బీ** చిట్యాల పట్టణంలో సెప్టెంబర్ 17 ప్రజా పాలన సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయంలో జి కృష్ణనాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎస్పీ జయలక్ష్మి మున్సిపల్ కార్యాలయంలో దండు శ్రీను పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారుల సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయ, ఆర్యులు అమర్నాథరెడ్డి,జాని షరీఫ్,నాయకులు పోకల దేవదాసు,కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,కూరెళ్ళ లింగస్వామి,బెల్లి సత్తయ్య, చెరుకుపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌటుప్పల్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు







**చౌటుప్పల్ సెప్టెంబర్ 17 ( సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణంలోని విశ్వకర్మ భవనంలో బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మకు పూజలు చేశారు. పట్టణంలోని జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగతికి మూలమైన విశ్వకర్మలు ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం విశ్వకర్మ ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మకు పెన్షన్ ఇవ్వాలని, ఎలాంటి గ్యారెంటీ లు లేకుండా రెండు లక్షల వరకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మనుమయ సంఘం, స్వర్ణకార సంఘం నాయకులు శానగొండ రాజు చారి, పగిడోజు శశిభూషణాచారి, పోలోజు సత్యనారాయణ, బొల్లోజు రవికుమార్, దాసోజు ఖబిక్షమాచారి, బ్రహ్మంగారి దేవాలయం అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, మండలోజు బిక్షమాచారి, దేవరకొండ నరసింహాచారి, కొండోజు సంతోష్ చారి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

**పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు**

**ఐటి రంగంలో భారత్ బంలగా ఉంది**

**వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి**

**సిఎం చంద్రబాబు నాయుడు**

విశాఖపట్నం,సెప్టెంబర్17:
మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉ న్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని



అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉ ందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉ త్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉ ప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నా మని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**

నెల్లూరు,సెప్టెంబర్17 :
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉ ండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉ న్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి



చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# వాడపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులు

**వెంకటేశ్వరస్వామి భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు**

**కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు**

ఆత్రేయపురం,సెప్టెంబర్17 :
వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావు, కూటమి నాయకులతో పరిశీలించారు. వకుళమాత అన్నదాన భవన కేంద్రం, కోనేరు, పార్కింగ్ తదితర ప్రదేశాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధిక సంఖ్యలో తరలివస్తున్న యాత్రికుల సౌకర్యార్థం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు- తెలిపారు. ద్వార బంధాల వెడల్పు, కొత్తగా తీసుకొచ్చిన స్లాట్ విధానం తో గతంలో గంటలు వ్యవధిపట్టే దర్శనం ఇప్పుడు త్వరగా పూర్తవుతుందని అన్నారు. చంటిపిల్లలు, తల్లులకు సులువుగా దర్శనం చేసుకునేలా ఇప్పటికే ఒక స్లాట్ ఉందని త్వరలో మరో స్లాట్ మొదలవు తుందన్నారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి స్వామివారికి బ్రహ్మోత్సవాలు జరగబోతున్నాయని తెలిపారు.
వకుళమాత అన్నదాన భవనాన్ని త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఇప్పటికే అన్నదాన భవనంలో సెంట్రలైజ్డ్ కిచెన్, డైనింగ్ మెటీ-రియల్స్ నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ వారు నిధులు అందించడానికి ముందుకు వచ్చినట్లు- తెలిపారు. పక్కనే ఒక డార్మిటరీ ఏర్పాటు- కోసం అనుమతులు లభించాయని అన్నదాన కేంద్రం నిర్మాణం అనంతరం - టె-ండర్లు పిలిచి రూ1.25 కోట్లతో డార్మటరీ పనులు సైతం మొదలవుతాయి అన్నారు. తిరుమల తరహాలో కంపార్ట్మెరట్లను ఏర్పాటు- చేసి స్లాట్ల విధానంలో స్వామివారి దర్శనం భక్తులు చేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు- తెలిపారు. ఇ ందుకోసం రూ.14 కోట్ల నిర్మాణం వ్యయం అంచనాలతో కంపార్ట్మెరట్ల నిర్మాణానికి డిజైన్లు రూపొందుతున్నాయని తెలిపారు. ఈనెల 20వ తేదీన పలు అభివద్ధి పనులకు -టెండర్లు పిలిచినట్లు- ఆయన తెలిపారు. రూ.1.25 కోట్లతో గృహ సంకల్ప వద్ద క్యూలైన్లు దగ్గర అభివద్ధి పనులు, పార్కింగ్ ప్రదేశం వద్ద ఏడెకరాల స్థలాన్ని లెవెలింగ్ చేశామన్నారు. కొత్త బ్రిడ్జి నుంచి వాడపల్లి వరకు ఉన్న రహదారిని డబల్ లైన్ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆయన స్వయంగా వచ్చి చూసి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపినట్లు- ఎంఎల్ఎ బండారు తెలియజేశారు. దీనికోసం రూ.6 కోట్ల భూసేకరణకు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆలయం వెనకాల ఫ్లరుఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్కెలేటర్ ఏర్పాటు- కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు- తెలిపారు. లక్షలాదిగా తరలి వస్తున్న యాత్రికులు ఏడు ప్రదక్షిణలు చేయడానికి నాలుగు మాడవీధులను వెడల్పు కూడా చేస్తామని తెలిపారు. కొత్త పార్కింగ్ ఏరియా నుంచి ఏటిగట్టు- మీదుగా రావులపాలెం గౌతమి బ్రిడ్జి వరకు రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటికే దీని కోసం నిధుల కోసం రుడాతో పాటు-, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌ను నిధుల గురించి చర్చించామన్నారు.

## 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తాం

**సిఐఐ సదస్సులో కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్**

విశాఖపట్నం,సెప్టెంబర్17 : 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం వేగంగా ముందుకెళ్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ అభివృద్ధిలో జీసీసీలు కీలక పాత్ర పోషించనున్నాయని ఆమె పేర్కొన్నారు. విశాఖ కేంద్రంగా జీసీసీలు ఏర్పాటు కావడం మంచి పరిణామమన్నారు. జీసీసీలు ఏర్పడితే భారతదేశం వరల్డ్ హబ్‌గా మారే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. రుషికొండలో జరిగిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్




బిజినెస్ సదస్సు లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ నివేదికను ఇద్దరూ సంయుక్తంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, మానవ వనరుల వినియోగం, నైపుణ్యం పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. అమరావతి ప్రస్తుతం ఫిన్‌టెక్ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పడుతున్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని చెప్పారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం, యువతకు శిక్షణ, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లు అమలు చేస్తున్నట్లు- తెలిపారు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు సిద్ధమవుతున్నాయని, అరుకు కాఫీకు ప్రత్యేక గుర్తింపు అందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యూహాత్మక రంగాలను మినహాయించి, మిగతా అన్ని రంగాల్లో ప్రైవేటీ-కరణకు అనుమతి ఇవ్వడం వల్ల, రాష్ట్రాల్లో ప్రైవేట్ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

**చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం**

అమరావతి,సెప్టెంబర్17:
బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై చర్చ జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సమావేశ వివరాలను మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత వెల్లడించారు. బీసీల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై చర్చించామని సవిత పేర్కొన్నారు. బీసీలపై దాడుల నివారించడంపై, వారి రక్షణ కోసం చట్టబద్ధంగా చేయాల్సిన అంశాలపై చర్చించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ నేతలు, ప్రజలను వేధించడమే లక్ష్యంగా అక్రమంగా కేసులు పెట్టారని, బీసీలను గత ప్రభుత్వం దారుణంగా హింసించిందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు బీసీలకు రక్షణ కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి మాన ప్రాణాలను, ఆస్తులు కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు (స॥సుశషు షూశష॥ ఆ). బీసీల రిజర్వేషన్లను చంద్రబాబు 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రబుత్వం ఆ రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించిందని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు ఏం చేయాలనే దానిపై చర్చించామని, దీనిపై న్యాయ పరిశీలన చేసి పకడ్బందీ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే లోపు రిజర్వేషన్లను పెంచే పక్రియను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

## దేశానికి మార్గదర్శకశక్తిగా మోడీ

**బర్త్‌డే విషెష్ తెలిపిన పవన్ కళ్యాణ్**

అమరావతి,సెప్టెంబర్17:
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మోదీ అని కొనియాడారు. భారత్ పట్ల ప్రధాన దృష్టి కేవలం పాలన గురించి మాత్రమే కాదని, దేశ ఆత్మను మేల్కొల్పడం అని అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రధానికి పవన్ బర్త్‌డే విషెస్ తెలియజేశారు.గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీ జీ మీ అద్భుతమైన ప్రయాణంలో అచంచలమైన క్రమశిక్షణ, నిబద్ధత ద్వారా, మన దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మీరు. భారత్ పట్ల మీ దృష్టి కేవలం పాలన గురించి కాదు, దేశ ఆత్మను మేల్కొల్పడం.. ప్రజలలో ఆత్మవిశ్వాసం, గౌరవం, ఐక్యతను పెంపొందించడం. ప్రతి పౌరుడు మన సంస్కృతి, వారసత్వం మరియు జాతీయ గుర్తింపు పట్ల గర్వపడేలా మీరు ప్రేరేపించిన విధానం భారతదేశ స్ఫూర్తిని బలోపేతం చేసింది. ఆత్మనిర్భర్ భారత్ కోసం మీ అవిశ్రాంత కృషి, పేదలు, అణగారిన వర్గాల పట్ల మీ దృఢ సంకల్పం మీ నాయకత్వానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోయే లక్షణాలు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం - వీక్షిత్ భారత్ కోసం మీ సంకల్పం ప్రతి భారతీయుడు దేశ నిర్మాణంలో పాల్గొనడానికి ఒక స్పష్టమైన పిలుపు. భారతదేశ ప్రయోజనాలను కాపాడటం, ప్రధాన శక్తులతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం. ఈ ప్రత్యేకమైన రోజున, మీరు ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని, మన దేశాన్ని నడిపించడానికి అచంచలమైన శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు మోడీ జీ' అంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## 15నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**

లండన్,సెప్టెంబర్17:
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉ ంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

## స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ

అమరావతి,సెప్టెంబర్17:
బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీ-చర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు.నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలన్నారు.. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటు-పరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్లపాటు- వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటు-పై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు.

కంటోన్మెంట్ బోర్డు

## జిహెచ్ఎంసిలో విలీనమా, ఎన్నికలా తేల్చండి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ,పరిపాలన సౌలభ్యం కోసం కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని, విలీనం ఆలస్యం అయితే కనీసం ఎన్నికలన్నా నిర్వహించాలని, కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పరిపాలన మూలన పడిందని, ప్రజల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివసిస్తున్న పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలని, పేద ప్రజలు నివసిస్తున్న భూములను బదలాయింపు చేసి ఆ భూములను ఫ్రీ హెూల్డ్ చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు కు చెల్లించాల్సిన 1000 కోట్ల ఆర్మీ చార్జీలను వెంటనే విడుదల చేయాలని తద్వారా నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న కంటోన్మెంట్ బోర్డు కు జవజీవాలు అందించాలని కోరారు.

## రాజీవ్ గాంధీనగర్‌లో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన బస్తీ వాసులు



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్లోని రాజీవ్ గాంధీ బస్తీ వాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన తమ బస్తీలో ప్రభుత్వ రేషన్ షాపు లేదని వృద్ధులు, మహిళలు రేషన్ కోసం చాలా దూరం వెళ్లవలసి వస్తుందని బస్తీ వాసులు వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాజీవ్ గాంధీ నగర్ బస్తీలోనే ప్రభుత్వ రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సబిత అనిల్ కిషోర్, సయ్యద్ మోసిన్, ఖలీల్, తాజుద్దీన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

అభ్యాస జూనియర్ కళాశాలలో సిడిఈ డబ్ల్యూ ఫ్యామిలీ

## కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**అల్వాల్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ అభ్యాస జూనియర్ కళాశాలలో సి డి ఈ డబ్ల్యూ (సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ వుమెన్ ) ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్, ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిటీం ఎస్ ఐ గీత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తగు జాగ్రత్తలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమానికి జాగృతి పోలీస్ కళాబృందం వారు హాజరై విద్యార్థులకు తమ పాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షిటీమ్ ఎస్ఐ గీత మాట్లాడుతూ ఈ రోజుల్లో అమ్మాయిలు ఇంట బయట ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని చాలా జాగ్రత్తగా ఉండాలని పోకిరీల వల్ల ఏదైనా ఇబ్బంది కలిగితే భయపడకుండా షిటీమ్ కు కంప్లైట్ చేయాలని తెలిపారు. అమ్మాయిలు అబ్బాయిల మాయ మాటలు విని మోసపోకూడదని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అబ్బాయిలు ఎక్కువగా డ్రగ్స్ గంజాయి కి బానిస అవుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని లేని పక్షంలో శిక్ష కు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు, షిటీమ్ ఎస్.ఐ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణములు ప్రభుత్వ ఆసుపత్రిలో

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పంది పంపిణీ







**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పాలతో పాలాభిషేకం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోట మాజీ మున్సిపాలిటీ చంద్రశేఖర్ పటేల్ మాణిక్ రావు పార్లమెంట్ కన్వర్ కోవూరు సంగమేశ్వర్ శ్రీశైలం శివలింగం శ్రీనివాస్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మోడీ 80 కోట్ల మంది ఆకలి తీర్చి 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకువచ్చారు అన్నారు సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం మోడీ జన్మదిన కావడంతో డబుల్ ధమాకా అని అన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి

## 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి కే యంయు




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోగత నెలరోజుల నుండి. నిరంతరం కురుస్తున్న అకాల వర్షాలకు పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని మునిగిపోయాయని మునిగిపోయిన పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి కే ఎం యు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం గంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పెసర మినుము. తోగాళ్లు వరి పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఎన్నో కష్టాలుపడి పెట్టిన పెట్టుబడి అంతా నీలపాలయ్యింది రైతులు బతకడం కష్టమైపోయింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు బాధల్ని తెలుసుకొని నష్టపైన రైతాంగానికి ఎకరాకు 30,000 వేల చొప్పున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని గంగమ్మ డిమాండ్ చేశారు ప్రభుత్వం స్పందించి అదుకోలేని. పక్షంలో రైతులకు చావేశరణ్యమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . రైతు ఏడ్చిన రాష్ట్రం ఎద్దు ఏడ్చిన ఎవ్వం ఎప్పుడు బాగుపడలేదని ఈ విషయాన్నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి నష్టపోయిన రైతాంగానికి వెంటనే రాష్ట్ర ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కె వినోద పత్తి మల్లమ్మ కావేలి గూడ నాగమణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ లేబరేటరీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, ఆట వస్తువుల పంపిణీ







**చౌటుప్పల్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం)** విద్యాభివృద్ధికి ఎస్ ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్ఐ లు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్ లు అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, ఆట వస్తువులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ పోలీస్ ఎస్ఐలు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్ లు హాజరై, వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న ఎస్ఆర్ లాబరేటరీ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు పరిశ్రమ సహకారాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎస్ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామస్తుల కోరిక మేరకు గత 13సంవత్సరాల నుంచి విద్యా వాలంటీర్లకు వేతనం చెల్లిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్, డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్, డైరీలు, ఆట వస్తువులు, చెస్, రింగ్ బాల్స్, వాలీబాల్స్ తో పాటు వివిధ రకాల ఆట వస్తువులు అందించామన్నారు. భవిష్యత్తులో పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏకే రమాదేవి, ఉపాధ్యాయులు జి వెంకటేశం, ఎస్ ఎం సి చైర్మన్ దీప, మాజీ సర్పంచ్ కొర్పూరి సైదులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భవన నిర్మాణ

## సామాగ్రిని అపహరిస్తున్న ముఠాను అరెస్టు చేసిన పోలీసులు




**అల్వాల్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో భవన నిర్మాణాల వద్ద సెంట్రింగ్ సామగ్రిని అపహరిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు పేట్ బషీర్ బాద్ ఏసిపి బాలగంగి రెడ్డి తెలిపారు.నిందితుల నుండి 3 లక్షల విలువైన సెంట్రింగ్ సామగ్రి తో పాటు నాలుగు సెల్ ఫోన్లు, ఒక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో ఒక మైనర్ తో కలిపి 5 మందిని అరెస్టు చేసిన అల్వాల్ పోలీసులు నిందితులను రిమాండ్ కు తరలించారు. జూబ్లీహిల్స్ కు చెందిన గోపాల్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి లో చెత్త సేకరించే ఆటో నడుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. గోపాల్ కొడుకు సుధీర్ తో పాటు అదే ప్రాంతానికి చెందిన చైతన్య, లక్ష్మణ్, వరుణ్ లు యూసఫ్ గుడా ప్రాంతంలో స్క్రాప్ దొంగతనాలు చేసేవారిని ఎసిపి వెల్లడించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ముఠాగా ఏర్పడి భవన నిర్మాణాల వద్ద ఉన్న సెంట్రింగ్ సామాగ్రిని అపహరించేందుకు ప్రణాళిక వేసినట్లు తెలిపారు. అల్వాల్ ప్రాంతంలో జిహెచ్ఎంసి చెత్త తరలించే వాహనాన్ని ఉపయోగించి సెంట్రింగ్ సామాగ్రిని అపహరించారు. దొంగలించిన సొమ్మును ముషీరాబాద్ లో జహీరుద్దీన్ అనే స్క్రాప్ వ్యాపారికి అమ్మినట్లు విచారణలో వెల్లడైంది. జూబ్లీహిల్స్ కు చెందిన చెత్త తరలించే వాహనం అల్వాల్ లో అనుమానాస్పదంగా కనిపించడంతో ఆరా తీయగా సెంట్రింగ్ సామాగ్రి అపహరించే ముఠాగా తేటతెల్లమైంది.

## తారా కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ వాణి, డాక్టర్ మల్లిక, వంటి వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన తర్వాత నిజాం పరిపాలన అలాగే కొనసాగిందని, నిజాం పాలనలో కాసిం రజ్వీ ఆధ్వర్యంలోని ప్రైవేటు సైన్యం తెలంగాణ ప్రజలపై హింసకు పాల్పడడం పట్ల, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆనాటి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13, 1948న జనరల్ మేజర్ చౌదరి ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్య జరపడం వల్ల హైదరాబాద్ సంస్థానము భారత సమాఖ్యలో సెప్టెంబర్ 17, 1948న విలీనమైంది. ఆనాటి నుండి భారత దేశ సమైక్యలో హైదరాబాద్ సంస్థానము హైదరాబాదు రాష్ట్రము పేరుతో కలిసి పోవడం వల్ల ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ప్రస్తుతం ఈ దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవం గా కళాశాలలో జరుపుకోవడం జరిగిందని తెలిపినారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వకృత్వ మరియు వ్యాసరచన పోటీలలో బహుమతి పొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ట్రాక్ సూట్ షూ పంపిణీ

– ఎన్‌శంకర్, మండల విద్యాధికారి సదాశివపేట మండలం






**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో బుధవార రోజున ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు. మన సదాశిపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులువిజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

మండల వ్యాప్తంగా

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండల లోని వివిధ ప్రభుత్వ, కార్యాలయంల వద్ద ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయా శాఖల అధికారులు జాతీయ జెండానుఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, రక్షకభట నిలయంలో ఎస్సై మధుకర్ రెడ్డి, పిఏసిఎస్ కార్యాలయం వద్ద పిఏసిఎస్ సీఈవో మధు, గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద గ్రామ కార్యదర్శిలు, వివిధ కార్యాలయంల వద్ద వివిధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన గ్రామపాలన అధికారులు



**ఖానాపురం సెప్టెంబర్ 17 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలో పలు గ్రామాలకు గ్రామపాలన అధికారులు పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు తహశీల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. ఖానాపురం మండలంలోని మంగళావారిపేట గ్రామపాలన అధికారిగా (జీపీఓ ) బి. వెంకటేశ్వర్లు, అలాగే దబ్బీర్ పేట జీపీఓ ఎం. కుమారస్వామి ,బుధరావుపేట జీపీఓ సిహెచ్. మహేందర్, బుధ రావుపేట-2జీపీఓ డి.నాగరాజు, ఖానాపురం-1 జీపీఓ ఎస్ .రాజు ,ఖానాపురం-2 జీపీఓ కె,స్వప్న అశోక్ నగర్ -2 జీపీఓ టి. హైమవతి, ధర్మరావుపేట జీపీఓ పి. రమేష్ లు పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## 23 వ తేదీన దివంగత నేత నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ని పురుషోత్తమాయ గూడెంలోని ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతున్న నూకల నరేష్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు పురుషోత్తమాయగూడెం మాజీ సర్పంచ్ నూకల అభినవరెడ్డి, ఈ సందర్భంగా ఈ నెల 23 వ తేదీన జరిగే దివంగత నేత నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నీ పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జర్నలిస్ట్ లతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరినీ పేరుపేరునా 23వ తేదీన జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలం రవీందర్ రెడ్డి, కురవి మాజీ జెడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి,కూరవి దేవస్థానం చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,మరిపెడ మాజీ సర్పంచ్ రాం లాల్, మాజీ ఎంపిటిసి గందసిరి అంబరీష,దంతాలపల్లి పిఏసిస్ చైర్మన్ సంపెట రాము, మురళీధర్ రెడ్డి,నూకల వేణుగోపాల్ రెడ్డి, గంధసిరి కృష్ణ ,వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


### రోడ్లు మీద వరినాటి వేసి
## నిరాశల తెలిపిన నారాయణఖేడ్ బిఆర్ఎస్ కార్యకర్తలు



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 17( సాక్ష్యం న్యూస్ )** ఈ రోజు నారాయణఖేడ్ బైపాస్ లో మీడియా సమావేశం లో మాజి ఛైర్మెన్ రూబీనా నజీబ్ మరియు మాజి ఎం పి టీ సి సయెద్ ముజామ్మిల్ మాట్లాడుతూ నారాయణఖేడ్ లో అభివృద్ధి పనిలు ఏమి జరగడం లేదు బైపాస్ నుంచి సేవాలాల్ చౌక్ వెళ్లే దారి పూర్తిగా దెబ్బతినది కావనా ఐ ఒక్క బైపాస్ రోడ్ ని వెంటనే పూర్తి చేయాలనీ డిమాండ్ చేసారు అదే విధంగా డ్రైనేజీ సిస్టం నేటి సౌకర్యం కలపాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, గోపాల్,మనూర్ మండల అధ్యక్షులు విఠల్ రావు పటేల్, ఖేడ్ మండల పార్టీఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదర్‌నగర్‌లో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు

– విశ్వకర్మ చిత్రపటానికి పూజ చేస్తున్న హైదర్ నగర్ విశ్వకర్మ సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి- సాక్ష్యం** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం హైదర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.స్థానిక హనుమాన్ దేవాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఏ మేరకు అయ్యప్ప విశ్వకర్మ, ప్రభాకర్ విశ్వకర్మ లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు సునీల్ విశ్వకర్మ, శ్యామ్ విశ్వకర్మ, సురేష్ విశ్వకర్మ, నాగప్ప విశ్వకర్మ, ఓంకార విశ్వకర్మ, బి. అశోక్,మారుతి విశ్వకర్మ, రాజు విశ్వకర్మ, జగన్నాథ్ విశ్వకర్మ, రఘు విశ్వకర్మ, మహదేవ్ విశ్వకర్మ ఏ.అశోక్,తదితరులు పాల్గొన్నారు.

### జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ
## లాంఛనాలతో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు






**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్: సెప్టెంబర్ 17** జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అధికారికంగా నిర్వహించిన విశ్వకర్మ జయంతి మహోత్సవం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశ్వకర్మ కుల సంఘ నాయకులను ఆహ్వానించగా వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య హాజరై విశ్వకర్మ భగవాన్ కి పూజలు చేసినారు అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ , జనగామ సిఐ దామోదర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధి రాములు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని ఇంకా సంఘం ముఖ్య నాయకులు విశ్వకర్మ భగవానుని పూజలో పాల్గొన్నారు.

## దేశప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మహిళలకుచీరలు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు గాదే రాంబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో చిల్లం చర్ల గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ( 75) వ జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన మనదేశ ప్రధాని అన్నారు. దేశ ప్రధానికి చిల్లంచర్ల గ్రామ మహిళలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 17( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో నలుగురు విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా ఎస్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జితే%శీ%దర్, విజయ్, రమేష్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు షానాజ్, షారుఖ్, ఫయాజ్, ఇర్ఫాన్ ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారం

## జాతీయ సమైక్యతకు.. జాతీయ గీతం దోహదం





**ఉప్పల్, సెప్టెంబర్ 17 (సాక్ష్యం)...**దేశ ప్రజల్లో జాతీయ సమైక్యతా, దేశభక్తిని పెంపొందించేందుకు జాతీయ గీతం దోహదపడుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం నాచారంలోని హెచ్ఎంటీ నగర్ లో ఫ్రెండ్స్ టీమ్ నిర్వాహకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రతిరోజు సామూహిక జాతీయ గీతాలాపన' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ప్రముఖ సినీ హీరో సుమన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకుముందు మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని ప్రజలందరి మధ్య సోదరభావం, ఐక్యతను చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. ప్రతిరోజు ఉదయం 7. 45 గంటలకు జరిగే సామూహిక జాతీయ గీతాలాపన లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమైక్యతా స్ఫూర్తి, సౌభ్రాతృత్వాన్ని చాటాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, ఫ్రెండ్స్ టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### నాచారం డివిజన్‌లో ఘనంగా జరిగిన
## దేశప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**ఉప్పల్, సెప్టెంబర్ 17 (సాక్ష్యం)....**ప్రధాని భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన జన నేత నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజి రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,అన్వర్, గంధమల్ల గోపి, వేణుగోపాల్, క్రాంతికుమార్, చారీ,సురేష్, సుభాష్, మంజులవాణి, అరుణ,కళావతి లావణ్య, పార్వతి, కాలనీ వాసులు మీసాల యాదగిరి, తెలిఫోన్ యాదగిరి,వేముల యాదయ్య, వేముల ముత్యాలు, కోటి,సాబెర్ భాయ్, కనకయ్య, గణేష్ సింగ్ సురేష్, మరియమ్మ, నర్సమ్మ, విజయలక్ష్మి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

– భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (సాక్ష్యం న్యూస్)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది.ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

### బిజెపి ఆధ్వర్యంలో
## తెలంగాణ విమోచన దినోత్సవం

ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గాదెరాంబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 సాక్ష్యం న్యూస్**మహబూబాబాద్ జిల్లా మరిపెడ లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ ఆధ్వర్యంలో కార్గిల్ సెంటర్ లో జాతీయ జెండా ఎగురవేసిన రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన రాష్ట్ర నాయకులు గాదెరాంబాబు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాల్వాయి మమత సంబరాలు చేసుకున్న బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్ భూక్యా సుధాకర్ నాయక్ బానోతు సాయి కుమార్ గంధసిరి వెంకన్నతండ సతీష్ బానోతు శ్రీనివాస్ బానోతు సక్రు ఆకుల హరిక్రిష్ణ అనంతల సురేష్ లక్ష్యాధికారి తప్పట్ల రామన్నఆబోతు సురేందర్ ఆబోతు రమేష్ బింగి రమేష్ బొమ్మనపల్లి నాగరాజు జక్కుల నాగరాజు వెన్ను సాగర్ గడ్డం శివ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజ్ఞన్ స్కూల్‌లో
## షీటీమ్ పై అవగాహన కార్యక్రమం




**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 17 ( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞన్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం షీటీమ్ ఏఎస్సై తులసి రామ్ నాయకత్వం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు విద్యార్థులకు భద్రతా చర్యలు, నేర నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే డయల్ 100, షీటీమ్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గైనికాడి సురేష్ గౌడ్, ప్రిన్సిపల్ విశ్వనాథ్, అధ్యాపకులు సాయిలు, పి.టి. సురేష్, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన
## గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎఫ్ సి బా రాణి ఏఈఓ రము




**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 (సాక్ష్యం న్యూస్)ం** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎన్సిబా రాణి ఏఈ రము ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది గ్రామంలో మొత్తం 22 ఇండ్లు సాంక్షన్ అయ్యాయి మూడు ఇండ్లు సెకండ్ బిల్లు తీసుకోవడం జరిగింది 13 ఇండ్లు మొదటి బిల్లు తీసుకోవడం జరిగింది ఇంకా మొదలు పెట్టినవారు తొందరగా కంప్లీట్ చేసి గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్లను కార్యక్రమాన్ని మందంజలో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎఫ్ సి బారాని ఏ ఈ రాము గ్రామపంచాయతీ అధికారి దుబ్బాక కల్పన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### పాత రాజంపేట
## గ్రామానికి జిపిఓగా రవి నియామకం

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (సాక్ష్యం న్యూస్)** కామారెడ్డి మున్సిపల్ లోని 6వ వార్డు పాత రాజంపేట గ్రామానికి ఇంతకుముందు వీఆర్వో ఉండేవారు ఇప్పుడు వాళ్ళ ప్లేస్ లో జి పి ఓ గా రవిని గవర్నమెంట్ మన గ్రామానికి నియమించింది ఈ శుభ సందర్భంలో జిపిఓగా రవిని పాతారాజంపేట పోచమ్మ గుడి వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ఘనంగా సన్మానించారు దీనిలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ హైమద్ %దీ%రవి రాములు రాజ్ కుమార్ కిషన్ నరేష్ భాస్కర్ వెంకట్ కొండల్ రెడ్డి చంద్రం రవి భూమయ్య నరేష్ రెడ్డి భాస్కర్ రమేష్ బాలరాజ్ లింగం రాజయ్య గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు




# టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్ల లిస్ట్ విడుదల

భారత్ క్రికెట్ జట్టుకు ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో జెర్సీ స్పాన్సర్‌గా ఖరారైంది. అపోలో టైర్స్ జెర్సీ స్పాన్సర్ హక్కులను దక్కించుకుంది. 2028 వరకు భారత్ ఆడే మ్యాచ్‌లకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ వ్యవహరించనున్నట్లు రీసెంట్‌గా బీసీసీఐ ప్రకటించింది. ఇందుకోసం ఒక్కో మ్యాచ్‌కు రూ. 4.50 కోట్లను అపోలో టైర్స్ చెల్లించనుంది. ఈ క్రమంలో టీమ్ఇండియాకు తొలిసారి జెర్సీ స్పాన్సర్‌షిప్ డీల్ ఎప్పుడు కుదిరిందో మీకు తెలుసా? అసలు భారత క్రికెట్ జట్టు జెర్సీకి తొలి స్పాన్సర్ ఎవరో తెలుసా? అలాగే ఇప్పటిదాకా ఏయే కంపెనీలు జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించాయి. ఎన్నేళ్లు స్పాన్సర్‌షిప్ చేశాయి. టీమ్ఇండియాకు ప్రముఖ కంపెనీ ఐటిసి లిమిటెడ్ (%×ుజ ాఱఎ్‌వఎ%) జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఈ కంపెనీయే తొలి స్పాన్సర్ కావడం విశేషం. 1993 నుంచి 2001 వరకు దాదాపు 8ఏళ్లు ఐటిసి లిమిటెడ్ స్పాన్సర్‌గా ఉంది. అప్పట్లో టెస్టుకు రూ.35 లక్షలు, వన్డేకు రూ.32 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ఎనిమిదేళ్లు అంటే 2001 వరకు కొనసాగింది. సహారా 2001 జూన్‌లో సహారా ఇండియా జెర్సీ స్పాన్సర్‌గా ఎంట్రీ ఇచ్చింది. టీమ్ఇండియా జెర్సీపై దాదాపు 12ఏళ్లు సహారా పేరే ఉంది. 2010లో మళ్లీ ఈ స్పాన్సర్‌షిప్ భారీ ధరకు రెన్యువల్ అయ్యింది. అంతర్జాతీయ మ్యాచ్‌కు రూ. 3.34 కోట్లు చెల్లించేలా 2010లో అగ్రిమెంట్ కుదిరింది. సహార అసోసియేషన్ సక్సెస్‌ఫుల్‌గా రన్ అయ్యింది. దీంతోపాటు సహారా ఇండియా సంస్థ ఐపీఎల్‌నూ ఎంట్రీ ఇచ్చిది. ఐపీఎల్‌లో సహారా కంపెనీ పుణే వారియర్స్ ఇండియా జట్టను సొంతం చేసుకుంది. అయితే %దీజజ×%తో వివాదాల వల్ల 2013లో అగ్రిమెంట్ ముగిసింది. 2014లో స్టార్ ఇండియా అనేక కంపెనీల నుంచి పోటీని ఎదుర్కొని, స్పాన్సర్‌షిప్ రైట్స్ పొందింది. ఈ ఒప్పందం ద్వారా %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌కు రూ.1.92 కోట్లు, %×జజ% మ్యాచ్‌లకు రూ. 61 లక్షలు సంపాదించింది. ఈ ఒప్పందం 2017లో ముగిసింది. రెన్యూవల్ కూడా కాలేదు. ఒప్పో మొబైల్స్ చైనా స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఒప్పో మొబైల్స్ రూ.1,079 కోట్ల రికార్డు ధరకు ఒప్పందం కుదుర్చుకుంది. %దీజజ×% ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.4.61 కోట్లు అలాగే %×జజ% మ్యాచ్‌కు రూ. 1.51 కోట్లు అందుకుంది. అయితే, ఈ అగ్రిమెంట్ కేవలం రెండు సంవత్సరాలకే మార్కెటింగ్ స్ట్రాటజీలో కారణాలు పేర్కొంటు ఒప్పందం నుంచి మధ్యలోనే 2019లో వైదొలిగింది. భారతదేశ ఎడ్యూకేషన్ టెక్ లీడర్ బైజూస్ 2019 మధ్యలో ఎంట్రీ ఇచ్చింది. ఒప్పో కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారమే బైజూస్ కొనసాగింది. ఈ అగ్రిమెంట్ మూడున్నర సంవత్సరాలు కొనసాగింది. ఇది 2023 మార్చిలో ముగిసింది. బైజూస్ సెప్టెంబర్ 2019 నుంచి మార్చి 2023 వరకు దాదాపు నాలుగు సంవత్సరాలు టీమ్ఇండియా స్పాన్సర్‌గా కొనసాగింది. భారత ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్11 మార్చి 2023లో స్పాన్సర్‌గా ఎంపికైంది. 158 మ్యాచ్‌లకు రూ. 358 కోట్ల విలువైన ఈ ఒప్పందం %దీజజ×%కి ద్వైపాక్షిక మ్యాచ్‌కు రూ. 4 కోట్లు, %×జజ% మ్యాచ్‌కు రూ. కోటి చెల్లించింది. అయితే, రీసెంట్‌గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. దీంతో తాజాగా అపోలో స్పాన్సర్‌గా వచ్చింది.

# ఒమన్ తో మ్యాచ్ కు టీమిండియాలో మార్పులు

డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనుకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణలు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక




పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్-4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.

# పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వైదొలిగిందా?

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత జరిగిన 'నో హ్యాండ్‌షేక్' వివాదం చివరికి పాకిస్తాన్ టోర్నీ నుంచి వెళ్లిపోయేలా చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఆసియాకప్ లో భాగంగా యూఏఈతో జరగాల్సిన మ్యాచ్ కు ఆటగాళ్లు హాజరు కాలేదు. హోటళ్లకే పరిమితమయ్యారు. అయితే బహిష్కరించినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు %ఖూాజు%లో %ు%20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, %ఖూాజు%, ఒమన్, హాంకాం జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ %ూా%లో భారత్, పాకిస్తాన్, %ఖూాజు%, ఒమన్ ఉన్నాయి. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత, భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తోపాటు టీమ్ మొత్తం పాక్




ప్లేయర్లతో హ్యాండ్‌షేక్ చేయకపోవడం వివాదాస్పదమైంది. ఇది %×జజ% కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు %్రజదీ% ఆరోపించింది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌నే కరచాలనం చేయవద్దన్నారని %్రజదీ% ఆగ్రహం వ్యక్తం చేసింది. %్రజదీ ×జజ%కు ఫార్మల్ కంప్లైంట్ చేసి, పైక్రాఫ్ట్‌ను మొత్తం టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇక్కడే విషయం మరింత తీవ్రమైంది. %్రజదీ% డిమాండ్‌ను ఆమోదించకపోతే %ఖూాజు%తో గ్రూప్ %ూా% మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేసింది. దానికి తగ్గట్లుగానే పాకిస్తాన్ ఆటగాళ్లు స్టేడియానికి రాలేదు. మ్యాచ్ జరగకపోతే %ఖూాజు% సూపర్ 4కు అర్హత సాధిస్తుంది. పాక్ ఎలిమినేట్ అవుతుంది. పాక్ మ్యాచ్ ఆడకపోవడం వల్ల భారీగా ఆర్థిక నష్టానికి గురి కానుంది. ఒక వేళ ఈ గ్రూప్ మ్యాచ్ ఆడితే.. పాకిస్తాన్ యూఏఈ కన్నా బలంగా ఉంది కానుక విజయం సాదించే అవకాశం ఉంది. ఆ తర్వాత మరోసారి పాకిస్తాన్ .. భారత్ తో తలపడాల్సిన పరిస్థితి వస్తుంది. దాన్ని ఎవాయిడ్ చేయడానికైనా బహిష్కరించాల్సిందేనని పాక్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది.




## అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్

ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12లి), నూరుల్ హసన్ (12లి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.
తర్వాత 155 పరగుల టార్గెట్‌తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మనుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది.

## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన హార్దిక్ పాండ్యా

టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా? మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా



ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.

## ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్ చోప్రాకు కోచ్‌గా వ్యవహరిస్తుండటం విశేషం.



# తిరువీర్ 'ది గ్రేట్ వెడ్డింగ్ షో' లాంటి మరిన్ని సినిమాలు చేయాలి

## – టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల

వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. 7 పి.ఎం.ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 7న సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మంగళవారం టీజర్‌ను రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు.

అనంతరం శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ''ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. సినిమా టీమ్ మొత్తం యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. అందరిలో మంచి వైబ్ ఉంది. సినిమా టీజర్ సరదాగా సాగిపోయింది. తిరువీర్ ప్రామిసింగ్ హీరో. టాలీవుడ్‌లో తనకంటూ సొంతంగా ఓ స్పేస్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ ఈవెంట్‌కు పిలిచినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అనిపించింది. తీరువీర్‌కు ప్రీ వెడ్డింగ్ షో లాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలి. హీరోయిన్ నాచురల్‌గా




కనిపించింది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించడానికి ధైర్యం, పాషన్ ఉండాలి. నిర్మాతలను చూస్తుంటే నా డాలర్ డ్రీమ్స్, ఆనంద్ రోజులు గుర్తొచ్చాయి. కంప్లీట్ క్లీన్ ఫిల్మ్ అని తీరువీర్ అన్నాడు. బ్యాక్‌డ్రాప్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. టీజర్‌ను చూడగానే సినిమా చూడాలని అనిపిస్తుంది. దర్శకుడి మార్కు కనిపిస్తుంది. ప్రీ వెడ్డింగ్ షో సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి'' అని తెలిపారు.

హీరో తిరువీర్ మాట్లాడుతూ ''ఫ్రెండ్ సజేషన్‌తో 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' కథ విన్నాను. కథ వింటున్నప్పుడు స్టార్టింగ్ నుంచి చివరి వరకు నవ్వుతూనే ఉన్నాను. అప్పుడే ఈ సినిమా చేయాలని ఫిక్సయ్యాను. మార్కెట్ లెక్కల గురించి ఆలోచించకుండా నిర్మాతలు సందీప్, రంజిత్ ధైర్యంగా సినిమా చేయడానికి ముందుకొచ్చారు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ రిస్క్ చేసి సినిమా చేస్తున్నప్పుడు మంచి కథను సపోర్ట్ చేయడానికి నేను ఏం చేయగలను అనిపించింది. పప్పెట్ షో అనే బ్యానర్ లాంచ్ చేసి రెమ్యూనరేషన్ తీసుకోకుండా సినిమాలో భాగం అయ్యాను. ఈ సినిమా నా నమ్మకాన్ని నిలబెడితే భవిష్యత్తులో ఇలాంటి కొన్ని సినిమాలు చేస్తాను. షూట్ మొత్తం పిక్నిక్‌లా సాగింది. ఇంటిల్లిపాది కలిసి చూసే మంచి సినిమాగా పప్పెట్ షో నిలుస్తుంది'' అని చెప్పారు.

ప్రొడ్యూసర్ సందీప్ మాట్లాడుతూ ''డైరెక్టర్ రాహుల్ నాకు ప్రొడ్యూసర్‌గా లైఫ్ ఇచ్చాడు. మేము అనుకున్న బడ్జెట్ కంటే ఐదింతలు పెరిగింది. కథపై నమ్మకంతో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశాం. 35 రోజులు అరకులో షూట్ చేశాం. చాలా సీన్స్ సింగిల్ టేక్‌లోనే చేశాడు తిరువీర్. సురేష్ బొబ్బిలి మంచి హిట్ సాంగ్స్ ఇచ్చాడు'' అని పేర్కొన్నారు.

డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ''ప్రొడ్యూసర్లు సందీప్, రంజిత్ ఫస్ట్ సిట్టింగ్‌లోనే కథను నమ్మారు. వన్ ఇయర్ జర్నీ చాలా సాఫ్ట్‌గా వెళ్లిపోయింది. మసూద హిట్టైనా తర్వాత తీరువీర్‌కు చాలా మంది కథలు చెప్పారు. కానీ వారందరిని కాదని డెబ్యూ డైరెక్టర్ అయినా నన్ను నమ్మాడు. అది జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను. రోహన్ డేట్స్ ఖాళీ లేకపోవడంతో తిరువీర్ ఒప్పించి అతడిని సినిమాలో భాగమయ్యేలా చేశాడు'' అని అన్నారు.

హీరోయిన్ టీనా శ్రావ్య మాట్లాడుతూ ''టీజర్ శాంపిల్ మాత్రమే. రెండు గంటలు ప్రతి సీన్, డైలాగ్ బాంబ్‌ల పేలిపోతాయి. తీరువీర్ నుంచి చాలా నేర్చుకున్నారు. ఆయనతో పనిచేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. హేమ పాత్రకు న్యాయం చేయడమే కాకుండా నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శకుడి న మ్మకాన్ని నిలబెట్టానని అనుకుంటున్నాను'' అని తెలిపింది.

నిర్మాత అశ్విత రెడ్డి మాట్లాడుతూ ''తీరువీర్, టీనా శ్రావ్య యాక్టింగ్ బాగుంటుంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ రాహుల్ ఈ మూవీని రూపొందించాడు. ప్రారంభం నుంచి చివరి వరకు ఆడియెన్స్‌ను నవ్విస్తుంది. విజయ్ దేవరకొండ, శేఖర్ కమ్ముల టీజర్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది'' అని చెప్పారు.

యాక్టర్ రోహన్ మాట్లాడుతూ ''రెండు గంటలు కడుపుబ్బా నవ్వించే మూవీ. అప్పుడే రెండు గంటలు అయిపోయిందా అనిపిస్తుంది. డ్రామా జూనియర్స్‌లో తిరువీర్ నాకు మెంటర్‌గా పనిచేశారు. చాలా కాలం తర్వాత మళ్లీ తిరువీర్‌తో పనిచేయడం ఆనందంగా ఉంది. మా ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే సీన్స్ పడి పడి నవ్విస్తాయి'' అని చెప్పారు.

యాక్టర్ నరేంద్ర రవి మాట్లాడుతూ ''మేమ్ ఫేమస్ తర్వాత నేను చేసిన సినిమా ఇది. ఇందులో మంచి పాత్ర చేశా. ఇన్‌స్టాగ్రామ్ రీల్‌లో నన్ను డైరెక్టర్ సెలెక్ట్ చేశారు. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. షూటింగ్‌లో తిరువీర్ ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను'' అని అన్నారు.

ఎడిటర్ నరేష్ మాట్లాడుతూ ''రెండు గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వించే మూవీ ఇది. చాలా మంది ఫొటోగ్రాఫర్స్, కొత్తగా పెళ్లైనా వాళ్లకు, పెళ్లిచేసుకోబోతున్న వాళ్లకు కనెక్ట్ అవుతుంది'' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ ''బ్యూటీఫుల్ ఫిల్మ్‌కు వర్క్ చేసిన ఫీలింగ్ కలిగింది. మంచి సినిమా రాబోతుంది. ప్రస్తుతం చిన్న సినిమాలు జనాదరణ పొందుతున్నాయి. క్లీన్ కామెడీ మూవీ. తిరువీర్ నాచురల్ యాక్టింగ్‌తో అదరగొట్టాడు. రోహన్ పాత్ర నవ్విస్తుంది. తమిళం, మలయాళం డైరెక్టర్లకు మించి అద్భుతంగా రాహుల్ ఈ సినిమాను రూపొందించారు. సందీప్ ప్రొడ్యూసర్‌లా కాకుండా స్నేహితుడిలా ఫ్రీడమ్ ఇచ్చారు. మంచి టీమ్‌తో పనిచేశాను'' అని అన్నారు.

# 'బ్యూటీ' అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉంటుంది..

## నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల

ఏ మారుతి టీం ప్రొడక్ట్, వానరా సెల్యూలాయిడ్, జీ స్టూడియో బ్యానర్లపై విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించగా.. జె.ఎస్.ఎస్. వర్ధన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా 'బ్యూటీ' నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

**ఫలితాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు నిర్మిస్తున్నారు కదా?**

సినిమా ఇండస్ట్రీలో ఒకటి లేదా రెండు శాతమే సక్సెస్ ఉంటుంది. ఒక మూవీ తీసి హిట్టు కొట్టేస్తా అని అంటే కుదరదు. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా నిర్మిస్తూనే ఉండాలనే ఉద్దేశం, లక్ష్యంతోనే ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కథలు, అన్ని రకాల జానర్లలో డిఫరెంట్ సినిమాలు నిర్మించాలని అనుకుంటూ ఉన్నాను. అందుకే 'బార్బరిక్', 'బ్యూటీ' చిత్రాలను నిర్మించాను. నెక్ట్స్ హారర్, కామెడీ ప్రధాన చిత్రాలను నిర్మించాలని అనుకుంటున్నాను.



**'బ్యూటీ' జర్నీ ఎలా సాగింది?**

ఇప్పటి వరకు 'బ్యూటీ' జర్నీ ఎంతో బాగా సాగింది. టైటిల్ ఎంతో క్యాచీగా ఉండటంతో.. జనాల్లోకి ఎక్కువగా వెళ్లింది. పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పటి వరకు చూసిన వారంతా కూడా మూవీని మెచ్చుకున్నారు. రిలీజ్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను.

**'బ్యూటీ'లో మీకు నచ్చిన అంశమేంటి?**

'బ్యూటీ' కథలో అందమైన ప్రేమ కథతో పాటుగా మనసుని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి. ప్రతీ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ చూడాల్సిన చిత్రంగా మా 'బ్యూటీ' నిలుస్తుంది. పిల్లలు, తల్లిదండ్రులు ఇలా అందరూ కలిసి చూడదగ్గ చిత్రం. నాకు పర్సనల్‌గా ఎమోషనల్ సీన్స్ అంటే ఇష్టం. ఈ కథలోని ఎమోషన్స్ నచ్చే నిర్మించేందుకు ముందుకు వచ్చాను.

**మారుతి గారు, జీ స్టూడియో సహకారం ఎలా ఉంది?**

'బ్యూటీ' కథను విన్న వెంటనే ఈ మూవీని చేద్దామని మారుతి గారికి చెప్పాను. జీ స్టూడియో సహకారం వల్లే మా సినిమాను ప్రతీ ఒక్కరికీ రీచ్ చేయగలిగాం. రిలీజ్ విషయంలో వారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. మా మూవీని దాదాపు 150 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాం. మౌత్ టాక్‌తో తరువాత మళ్లీ థియేటర్లను పెంచుతాం.

**'బ్యూటీ' విషయంలో బడ్జెట్ ఎందుకు పెరిగింది?**

'బ్యూటీ'ని ప్రారంభంలో వేరే హీరోయిన్‌తో షూటింగ్ చేశాం. ఓ వారం రోజులు అలా షూటింగ్ చేశాం. ముందుగా రైటర్ ఈ మూవీని డైరెక్ట్ చేశారు. హీరోయిన్ పక్కింటి అమ్మాయిలా ఉండాలి అనుకున్నాం. ఆ హిరోయిన్ పాత్రకు అంతగా సెట్ అవ్వడం లేదు అని అంతా అనుకున్నాం. ఆ తరువాత నీలఖి ఈ సినిమాలోకి వచ్చారు. అలా సినిమా ఆరంభంలో చేసిన షూటింగ్ అంతా వృథా అయింది. దాని వల్ల బడ్జెట్ కాస్త పెరిగింది.

**'బ్యూటీ'కి ఇప్పటి వరకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?**

'బ్యూటీ' మూవీని ఇప్పటి వరకు చాలా మంది చూశారు. కొందరైతే 'బేబీ', 'కోర్ట్' స్టైల్లో ఉందని మెచ్చుకున్నారు. ఇంకొందరు అయితే వంద కోట్లు కలెక్ట్ చేసే సత్తా ఉన్న చిత్రమిదని ప్రశంసించారు. అన్ని వర్గాల ఆడియెన్స్‌ను మెప్పిస్తుందని పొగిడారు.

# తమిళ్ లో సూపర్ హిట్ అయిన అథర్వ మురళీ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్'.. లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా తెలుగులో విడుదల చేస్తున్న ఎ.రాజు నాయక్

అథర్వా మురళీ ఇటీవల 'టన్నెల్' అంటూ ఓ క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌తో ఆడియెన్స్ ముందుకు వచ్చి తమిళ్ లో మంచి విజయం సాధించారు. తమిళంలో హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న 'టన్నెల్' తెలుగు ఆడియెన్స్ ముందుకు సెప్టెంబర్ 19న రాబోతోంది. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఎ.రాజు నాయక్ గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు.



ఇప్పటికే రిలీజ్ చేసిన 'టన్నెల్' తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ట్రైలర్ చూస్తేనే చాలా గ్రిప్పింగ్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్ మూవీగా ఉందని అర్థం అయింది. ఇక ఇప్పుడు ఈ చిత్రానికి సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్‌ను ఇచ్చారు. సినిమా ఆద్యంతం గ్రిప్పింగ్‌గా ఉందని, మంచి మెసెజ్‌ను కూడా ఇచ్చేలా అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు.

లావణ్య త్రిపాఠి, అథర్వ కాంబో తమిళ్ ప్రేక్షకులను అలరించగా ఇప్పుడు తెలుగులో అలరించనున్నారు. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్‌లకు అందరూ వావ్ అనాల్సిందే. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా తెలుగులో రిలీజ్ చేయనున్నారు.

# పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ నిర్మిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ "మా వందే" అనౌన్స్ మెంట్

దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. సమాజం కోసం ఎన్నో ఆకాంక్షలు గల బాలుడి నుంచి దేశ ప్రధానిగా మోదీ ఎదిగిన క్రమాన్ని "మా వందే" సినిమాలో చూపించనున్నారు. ఈ రోజు మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా



చిత్ర నిర్మాత వీర్ రెడ్డి.ఎం. మాట్లాడుతూ – ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఆయన జీవిత కథా చిత్రం "మా వందే"ను మా సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై అనౌన్స్ చేయడం సంతోషంగా ఉంది. మోదీ గారి వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాలన్నీ ఎంతో సహజంగా మా సినిమాలో చూపించబోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందే "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ నిర్మిస్తున్నాం. ప్రపంచనాయకుడిగా మోదీ ఎదగడం వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి గల అనుబంధం ఈ చిత్రంలో భావోద్వేగాలను పంచనుంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం ఈ కథలో కీలకాంశంగా ఉండనుంది. మచ్చలేని నాయకుడిగా దేశ సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న ప్రధాని మోదీ జీవిత విశేషాలను "మా వందే" సినిమాటిక్ యూనివర్స్ లో ప్రేక్షకులందరికీ నచ్చేలా ఆవిష్కరించబోతున్నాం. అన్నారు.

# భద్రకాళి నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీ

## ఆడియన్స్‌కి కచ్చితంగా కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: హీరో విజయ్ ఆంటోనీ

హీరో విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో విజయ్ ఆంటోనీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**భద్రకాళి కథ ఎలా ఉండబోతుంది?**

–భద్రకాళి పొలిటికల్ థ్రిల్లర్. కరెంట్ పొలిటిక్స్ ఇందులో కోర్ ఎలిమెంట్. నేను పొలిటికల్ మీడియేటర్ గా కనిపిస్తాను. సాదరణంగా రాజకీయాల్ని మనం సినిమాల్లో చాలా డ్రమెటిక్ గా చూస్తాం. కానీ ఈ సినిమాలో పొలిటిక్స్ చాలా నేచురల్ గా చూపించడం జరిగింది. రాజకీయాల్లో ఒక మీడియేటర్ పాత్ర ఎలా ఉంటుంది? ఒక పెద్ద పెద్ద స్కాం లో తన పాత్ర ఏమిటి? అనేది ఆడియన్స్ కి న్యూ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఈ పొలిటిక్స్ ప్రతి ఒక్కరు రిలేట్ చేసుకునేలా వుంటుంది.

**ఈ కథ ఎంచుకోవడానికి కారణం?**

–డైరెక్టర్ అరుణ్ ప్రభు గారు అద్భుతమైన కథ తీసుకొచ్చారు. ఆయన ఇంతకుముందు రెండు సినిమాలు చేశారు. అందులో అరవి సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన దర్శకత్వంలో నా 25వ సినిమా రావడం ఆనందంగా ఉంది ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఇది బిగ్గెస్ట్ మూవీ ఇది.

– నా ప్రతి సినిమాకి ఒకేలాగా కష్టపడతాను. ప్రతి సినిమా నాకు ఇంపార్టెంట్. ఐతే భద్రకాళి రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో తీసిన సినిమా. ఇది కథ, స్కేల్ పరంగా బిగ్గర్ మూవీ.

–పొలిటికల్ సినిమాల్లో ఇది ఒక డిఫరెంట్ మూవీ. ఇలాంటి పొలిటికల్ బ్రోకర్ క్యారెక్టర్ ఇప్పటివరకు క్యారెక్టర్ రాలేదు. ఈ ప్రతి ఎలిమెంటు చాలా రియల్ గా కనిపిస్తుంది. మేకప్ లేకుండా నటించడం జరిగింది. మా ప్రతిదీ చాలా నేచురల్ గా తీశారు. ఇది రొటీన్ పొలిటికల్ సినిమా కాదు, ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**పాటలకి స్కోప్ ఉందా?**

–ఆర్ఆర్ ఇందులో చాలా క్రూషియల్. అలాగే నాలుగు పాటలు ఉన్నాయి. ఆ నాలుగు కూడా సిచువేషనల్ సాంగ్స్ మోంటేజెస్. కథకు అనుగుణంగానే వస్తాయి.

**అరుణ్ ప్రభు గారు ఈ కథ చెప్పినప్పుడు మీకు ఎలాంటి ఎక్స్పీరియన్స్ వచ్చింది?**

–నేను అరుణ్ గారితో ఒక సినిమా చేయాలని ముందే డిసైడ్ అయ్యాను. ఆయనకి నేను పెద్ద ఫ్యాన్ ని. ఆయన చెప్పిన తర్వాత కథ అద్భుతంగా నచ్చింది. అయితే ఆయన ప్రీవియస్ కంటే బిగ్ బడ్జెట్ కథ చెప్పారు. నా కెరీర్ లోనే బిగ్గెస్ట్ బడ్జెట్ తో వస్తున్న సినిమా ఇది.

**హీరోయిన్ తృప్తి రవీంద్ర రియా క్యారెక్టర్స్ గురించి?**

ఈ చిత్రంలో తృప్తి రవీంద్ర వైఫ్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. రియా పోలీస్ క్యారెక్టర్ చేస్తుంది. నన్ను క్యాచ్ చేయాలనుకునే క్యారెక్టర్ అది. ఈ రెండు క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి.

**ఈ సినిమా సురేష్ గారు రానా గారు రిలీజ్ చేస్తున్నారు కదా.. వారితో మీ అనుబంధం ఎలా ఉంటుంది?**

–సురేష్ గారు నా గత చిత్రం మార్గాన్ ని చాలా అద్భుతంగా రిలీజ్ చేశారు. ఆ సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. నిర్మాత రామాంజనేయులు గారు మేము మరోసారి సురేష్ ప్రొడక్షన్ వారితోనే కొలాబరేట్ అవ్వాలనుకున్నాం. వారు ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు.

–సురేష్ గారితో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. అన్ కండిషనల్ గా సపోర్ట్ చేస్తారు. దాదాపు 300 పైగా



థియేటర్స్ లో ఈ సినిమాని రిలీజ్ చేయబోతున్నారు. ఇది నా కెరీర్ లో ఒక ఇంపార్టెంట్ సినిమా.

**25 సినిమాల జర్నీ ఎలా అనిపించింది?**

–చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు ఎంతో ప్రేమ అభిమానాన్ని పంచారు. తెలుగు ప్రేక్షకులు కూడా గొప్పగా ఆదరించారు. నాకు టాలెంటు ఉందో లేదో తెలియదు కానీ నేను చాలా సిన్సియర్ హార్డ్ వర్క్ చేస్తాను. సినిమా కోసం రాత్రి పగలు కష్టపడతాను. భవిష్యత్తులో కూడా ఎంతో హార్డ్ వర్క్ చేసి నిజాయితీతో కూడిన సినిమాలని చేయాలని భావిస్తున్నాను.

**మీరు యాక్టింగ్, డైరెక్షను, మ్యూజిక్ ఇలా చాలా డిపార్ట్మెంట్స్ చేస్తున్నారు కదా.. ఈ విషయంలో ఒత్తిడి ఉంటుందా?**

ఎలాంటి ఛాలెంజ్ లేదు. ఎందుకంటే ఒక సమయంలో ఒకటి ఒకే పని చేస్తాను. అయితే సమయాన్ని మేనేజ్ చేసుకోవడం అనేది కొంచెం ఛాలెంజ్ తో కూడుకున్న విషయం. యాక్టింగ్, నిర్మాణం కారణంగా మ్యూజిక్ కి తక్కువ సమయం వుంటుంది. ఇకపై మ్యూజిక్ కోసం కూడా ప్రత్యేకంగా సమయం కేటాయించాలని భావిస్తున్నాను.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?**

–బిచ్చగాడు డైరెక్టర్ తో వంద దేవుళ్ళు సినిమా చేస్తున్నాను. బిగ్ స్కేల్ మూవీ అది. తెలుగు తమిళ్లో రెండు భాషల్లో ఒకేసారి ఆ సినిమా రిలీజ్ అవుతుంది


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756